ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించాలి

● అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ : పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలం పూర్, జనవరి 11 : జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు, మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలని ఆలయ ఈవో పురేందర్‌కుమార్, ఆలయ పాలక మండలి కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే విజయుడు సూచించారు. శనివారం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు, మహా శివరాత్రి ఉత్సవాల పోస్టర్లు , కరపత్రాలను ఆలయ పాలక మండలి సభ్యులు, దేవస్థానం సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈనెల 30వ తేదీ గురువారం నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు మహా శివరాత్రి ఉత్సవాలు, అదేవిధంగా ఫిబ్రవరి 25 నుంచి మార్చి 1వ తేదీ వరకు జోగులాంబ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే విజయుడుకు అమ్మవారు, స్వామివారి ఆలయాల్లో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పురేందర్‌కుమార్, ఆలయ పాలక మండలి కమిటీ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు విశ్వనాథరెడ్డి, గోపాల్, జగదీశ్వర్ గౌడ్, నాగశిరోమణి, సరస్వతి, జగ మోహన్‌నాయుడు, అడ్డాకుల రాము, వెంకటేశ్వర్లు, జయరాముడు, పులేందర్, పట్టణ ప్రముఖులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తా..

అలంపూర్ చౌరస్తా, జనవరి 11 : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. అలం పూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజోళి మండలం మాన్‌దొడ్డి గ్రామంలో స్వయంభూ లక్ష్మీమాధవస్వామి జాతర మహోత్సవ ఆహ్వాన పోస్టర్ శనివారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కష్టాలను పరిష్కరించేందుకు ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మానోదొడ్డి, గ్రామ స్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

● అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

గద్వాల, జనవరి 11 : రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడీవోసీ సమావేశ హాల్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమ, నిరుపేద కుటుంబాల అభివృద్ధికి రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైనా రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తి చేయాలని సూచించారు. 16 నుంచి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి 19వ తేదీ నాటికి కార్యాలయాల్లో సమీక్ష జరిపి తుది జాబితాను 20వ తేదీకి అందజేయాలన్నారు. 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు మండలాలుగా విభజించి ప్రతిగ్రామానికి డిప్యూటీ తాసీల్దార్‌ను బాధ్యత వహించేలా చూడాలని పేర్కొన్నారు. డేటాను సక్రమంగా సమీక్షించి సరైనా పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. వడ్డే ఓబన్న జీవితం, స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ అన్నారు. శనివారం ఐడీవోసీ ఆవరణలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, వ్యవసాయశాఖ జిల్లా అధికారి సక్రియానాయక్, ఏవో వీర భద్రప్ప, బీసీ సంక్షేమ అధికారి రమేశ్‌బాబు, సరోజ అన్నిమండలాల తాసీల్దార్లు, ఆర్ ఐలు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా నాగరాజు

నాగరాజు

గోపా మోట, జనవరి 11 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జిగా మండల కేంద్రానికి చెందిన నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతియాదవ్, మాజీ వైస్ఎంపీపీ చంద్రశేఖర్, యూత్ మండలాధ్యక్షుడు రాజేశ్ ఆచారి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రవి, సోషల్ మీడియా పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాము, కమిటీ సభ్యుడు అలీం పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

అయిజ రూరల్, జనవరి 11 : క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మండలంలోని సంకాపురంలో శనివారం క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రీడలు ఆడడం వల్ల దేహదారుఢ్యం పెరుగుతుందని చెప్పారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

అలం పూర్ చౌరస్తా, జనవరి 11 : ఉండవెల్లి మండలంలోని బైరపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాండు, గోపాల్, శ్రీకాంత్, నాగరాజు, నాగేశ్, రమణ, రాజు, మద్దిలేటి, రమేశ్, రవి, చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో చేర్చాలి

పెబ్బేరు, జనవరి 11 : వడ్డెర సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం రాష్ట్ర నాయకుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం పెబ్బేరులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన వడ్డెరలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, అంజి, నరేశ్, బలరాం పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ట్యాంక్ విరాళం

వడ్డేపల్లి, జనవరి 10 : శాంతినగర్‌కు చెందిన సేవా సమితి సభ్యుడు షేక్ అస్లాం షరీఫ్ తన పుట్టిన రోజు సందర్భంగా వడ్డేపల్లి కస్తూర్బా పాఠశాలకు వెయ్యి లీటర్ల నిల్వ చేసే వాటర్ ట్యాంక్‌ను శనివారం విరాళంగా అందజేశాడు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ పద్మ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలు గుర్తించి పాఠశాలకు ట్యాంక్‌ను అందజేసిన అస్లాంకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యుడు దాసువరం నాగరాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

గట్టు, జనవరి 11 : గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని అవ

చేతిరాళ్ల ఎత్తే పోటీలను ప్రారంభిస్తున్న బాసు హన్మంతు

సరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు అన్నారు. మండలంలోని రాయపురంలో గోకారమయ్య ఉర్సు సందర్భంగా నిర్వహించిన చేతిరాళ్ల ఎత్తే పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. అంతకుముందు ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్ నాయుడు, నూర్ పాషా, శ్రీరాములు, రామునా యుడు, రాజునాయుడు, తిమ్మప్ప గౌడ్, వీరేశ్, ముని మౌర్య, కర్రెప్ప, ఓబులేశ్ పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 11 : మండలంలోని సరస్వతీ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో భోగి మంటలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి పాఠశాల ప్రాంగణంలో రంగు రంగుల ముగ్గులు వేశారు. రంగోలి పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

అయిజ, జనవరి 11 : రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లు జాగ్రత్తలు

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై విజయ్ భాస్కర్

తీసుకోవాలని ఎస్సై విజయ్ భాస్కర్ ఆటో డ్రైవర్లను ఆదేశించారు. శనివారం పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 ఏళ్లు నిండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు వాహనాలను నడపాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

దినదినాభివృద్ధి చెందుతున్న గద్వాల

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గద్వాల రూరల్/మల్దకల్, జనవరి 11 : నడిగడ్డ ఇలవెల్పు జములమ్మ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గం దినదిన అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం నడిగడ్డ ఇలవెల్పు జములమ్మ పరశురామ స్వామి దేవస్థాన నూతన చైర్మన్, డైరెక్టర్ల పాలక మండలి ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులను ఈవో పురేందర్, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే సమక్షంలో దేవాదాయ శాఖ అధికారులు నూతనంగా నియామకమైన చైర్మన్ వెంకట్రా ములు, డైరెక్టర్లచే ప్రమాణం స్వీకారం చేయించారు. మల్దకల్ మండలం నేతువానిపల్లి లో శనివారం గ్రామ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రిమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంతు, విని యోగదారుల ఫోరం రాష్ట్ర మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ భాస్కర్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రామ మోహన్‌రెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.

ముగ్గులు.. హస్తకళకు ప్రతిబింబాలు

● ఎస్సీ రావుల గిరిధర్

ముగ్గులను తిలకిస్తున్న ఎస్సీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, జనవరి 11 : ముగ్గులు భారతీయ మహిళల హస్తకళా నైపుణ్యానికి ప్రతిబింబాలని ఎస్సీ రావుల గిరిధర్ అన్నారు. సంక్రాంతి సంబురాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ కార్యాలయం ప్రాంగణంలో జనమైత్రి క్రీడల్లో భాగంగా జిల్లాలోనే మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ హాజరై మాట్లాడుతూ భారతీయుల సంస్కృతి, సాంప్రదాయంలో ముగ్గులది ప్రధానమైన పాత్ర ఉందన్నారు. ఎస్సీ సతీమణి అపర్ణ కుటుంబ సభ్యులతోపాటు పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇతర ప్రాంతాల వారితో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ ఉమామహేశ్వర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఎకరా పొలం ఎండినా కాంగ్రెస్‌దే బాధ్యత

● ఏడాది గడిచినా అభివృద్ధి శూన్యం ● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి, జనవరి 11(నమస్తే తెలంగాణ) : యాసంగిలో ఒక్క ఎకరా పొలం ఎండినా కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ డిమాండ్ చేశారు. నదులన్నీ పుష్కలంగా పారినా కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతో యాసంగికి సాగునీరు అందించలేని దుస్థితి ని కల్పించిందని ఆయన విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయ్‌కుమార్‌లతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఇద్దరు కేబినెట్ ర్యాంకులతో ప్రభుత్వంలో కీలకంగా పని చేస్తున్నారని, వీరివల్ల జిల్లా రైతాంగానికి ఎలాంటి మేలు జరగడంలేదన్నారు. గతంలో మాదిరిగానే వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లాయని కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో పూర్తిస్థాయిలో సాగునీరివ్వాలని గట్టు యాదవ్ డిమాండ్ చేశారు. డీఈ స్థాయి అధికారితో సాగునీరివ్వలేమని చెప్పించి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా నియోజకవర్గంలో కొత్త అభివృద్ధి పనులు ఎక్కడున్నాయని నాయకులు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మంజూరు చేయించిన పనులను రద్దు చేయడమే తప్పా కొత్త వాటిని మంజూరు చేయించడం లేదన్నారు. రుణమాఫీ, రైతు భరోసాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కంట్లో కన్నీరు తెప్పిస్తుందని వారు విమర్శించారు. ఇప్పటి వరకు రుణమాఫీలో కేవలం 60శాతం కూడా పూర్తి కాలేదని వ్యవసాయ శాఖ లెక్కలే చెబుతున్నాయని, ఇంత బహిరంగంగా కనిపిస్తున్నా.. నూటికి నూరు శాతం రుణమాఫీ చేశామని కాంగ్రెస్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు. ఇక రైతు భరోసా పేరుతో ఇప్పటికే రెండు సీజన్లు ఎగనామం పెట్టిందని, ఈనెల 26వ తేదీ నుంచి వేస్తామంటున్న రైతు భరోసా ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు. గందరగోళంగా కాంగ్రెస్ పాలన సాగుతుందని, 24 గంటల విద్యుత్ అంటూ ఉపన్యాసాలు తప్పా ఎక్కడ కరెంట్ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మయ్య, రమేశ్‌గౌడ్, రఘుపతి డ్డి, కురుమూర్తి యాదవ్, మాణిక్యం, కుమార్‌యాదవ్, రాళ్ల కృష్ణయ్య, పరంజ్యోతి, మాదా మోడ్డి, అశోక్, గౌడా నాయక్, మహేశ్వర్ రెడ్డి, జగన్నాధం, చిట్యాల రాము, హుస్సేన్, రమేశ్ పాల్గొన్నారు.

ఓబన్న సేవలు ఆదర్శనీయం

● ఊరూరా విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించిన అధికారులు, నాయకులు

వనపర్తిటౌన్ : కలెక్టరేట్‌లో ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

కొత్తకోట చౌరస్తాలో వడ్డెర ఓబన్న జయంతిని నిర్వహించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రాలతోపాటు ఆయా మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య పోరాటయోధుడు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పలు ప్రాంతాల్లో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వడ్డె ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, స్వాతంత్రోద్యమంలో తొలితరం ఉద్యమంలో పాల్గొన్నారని ఆయన ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి ప్రధాన అనుచరుడని, బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంచి విలువలు పాటిస్తూ నిస్వార్థంగా దేశం కోసం పోరాటం చేశారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలతోపాటు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– నెట్‌వర్క్
జోగులాంబగద్వాల/వనపర్తి, జనవరి 11

అమరచింత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

● మున్సిపల్ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి

మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న టీకే శ్రీదేవి

అమరచింత, జనవరి 11 : నియోజకవర్గంగా ఉన్న అమరచింత అశించినంతగా అభివృద్ధి చెందలేదని, అందుకోసమే అమరచింత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మున్సిపాలిటీగా ఏర్పాటు చేశామని మున్సిపల్ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి పిలుపుమేరకు అమరచింతకు వచ్చిన ఆమె మున్సిపాలిటీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అమరచింతలో ఎక్కువగా బీడీ, చేనేత, వ్యవసాయ కార్మికులు ఉన్నారని అమరచింత అభివృద్ధిపై ఇప్పటికీ తనకు ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. కాగా మొదటిసారి అమరచింతకు వచ్చిన మున్సిపల్ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవికి మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ నూరు తుదీబ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి, రిటైర్డ్ ఫారెస్టు అధికారి రామన్‌గౌడ్, కౌన్సిలర్లు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి సేవాసమితి అధ్యక్షుడు సయ్యద్ లాలాపాషా పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి రఘునాథ్‌రెడ్డి

వనపర్తి టౌన్, జనవరి 11 : విద్యార్థిగా ఉన్నప్పుడు కబడ్డీ, రన్నింగ్, లాంగ్ జంప్ మరెన్నో ఆటల్లో రాణించి నేటికి కూడా 68 సంవత్సరాల వయస్సుల్లో పతకాలు సాధిస్తూ నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న వ్యక్తి రఘునాథ్‌రెడ్డి అని మహానీయుల స్ఫూర్తి వేదిక నాయకుడు రాజారాంప్రకాశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వనపర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన రఘునాథ్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నర్సింహా, విజయ్‌కుమార్, రాములు, రంగస్వామి, వెంకటస్వామి, కరుణాకర్‌శెట్టి, వెంకటస్వామి శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజ విక్రయిస్తే చర్యలు

ధరూరు, జనవరి 11 : చైనా మాంజా వినియోగిస్తే

దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఎస్సై అబ్దుల్ షుకూర్

చినా, విక్రయించినా చర్యలు తప్పవని ధరూరు ఎస్సై అబ్దుల్ షుకూర్ హెచ్చరించారు. ఎస్సీ ఆదేశాల మేరకు ఆయన శనివారం మండల కేంద్రంలోని కిరాణ దుకాణాలు, గిఫ్ట్ సెంటర్స్‌ల్లో తనిఖీలు చేపట్టారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగుర వేయడానికి చైనా మాంజా ధారం వినియోగించినా, విక్రయించినా చూడాలని హెచ్చరించారు. దేశీయ ధారంతోనే పతంగులను ఎగురవేయాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా చైనా మాంజా కనబడితే 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చోరీల నియంత్రణకు పోలీసుల సూచనలు పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అమరచింత ఎస్సై సురేశ్

అమరచింత, జనవరి 11 : మండల కేంద్రం తోపాటు ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాల వద్ద, ప్రార్థన మందిరాల వద్ద చోరీలు జరగకుండా ఉండేందుకు నిర్వాహకులు పోలీసులు సూచించిన నియమాలను పాటించాలని ఎస్సై సురేశ్ పేర్కొన్నారు. శనివారం అమరచింత పోలీసుస్టేషన్ ఆవరణలో మండలంలోని ఆలయాలు, చర్చీలు, ప్రార్థనల మందిరాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈమధ్యకాలంలో దొంగలు ఆలయాలు, ప్రార్థన మందిరాలను టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారని, వాటిని నియంత్రించేందుకు ఆలయాల్లో, మసీదుల్లో, చర్చీల్లో భద్రత చర్యల్లో భాగంగా లాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిర్వాహకులు పోలీసులకు సహకరించి తమ సూచనలను పాటించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వనపర్తి టౌన్, జనవరి 11 : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కీర్తిశుభలు గోనూరు యాదగిరి స్మారకార్థం నిర్వహిస్తున్న వనపర్తి క్రికెట్ లీగ్ సీజన్-3 పోటీలను శనివారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అంతకుముందు గోనూరు యాదగిరి చిత్రపటం వద్ద ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్‌చైర్మన్ కృష్ణయ్య, నాయకులు పాల్గొన్నారు.

వడ్డెర ఓబన్న చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

అయిజ, జనవరి 11 : స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డెర ఓబన్న చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అయిజ పట్టణంలోని కేబీఎస్ బ్యాంక్ సమీపంలో వడ్డెర సంఘం అలంపూర్ నియోజకవర్గ నాయకులు డీలర్ నాగన్న ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉయ్యాలవాడ నర్సింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ బ్రిటిష్ సర్కారును గడగడ లాడించిన వీరుడు ఓబన్న అని కొనియాడారు. ఆయన చరిత్ర రాబోయే తరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని పాఠ్య పుస్తకాల్లో ఆయన జీవిత చరిత్రను ప్రచురించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు, వడ్డెర సంఘం, ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మదనాపురం, జనవరి 11 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని వాహనాన్ని శనివారం తెల్లవారు జామున పోలీసులు పట్టుకున్న ఘటన చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల మేరకు శనివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. ఆత్మకూరు నుంచి కొత్త కోట వైపు మదనాపురం మీదుగా వెళ్తున్న అశోక్ లైలాండ్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా వాహనంలో సుమారు 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి వాహన డ్రైవర్‌ను విచారించారు. మహేశ్ అనే వ్యక్తి గ్రామంలో తక్కువ ధరకు రేషన్ బియ